
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 39 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 22.05.2025





## మెరుగైన వైద్యం అందించాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

- పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం
- రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మన చౌరాస్తా : మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని..దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్యర్ర తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.




General News



# సరస్వతీ పుష్కరాలకు
# పోటెత్తుతున్న భక్తులు

**కాళేశ్వరం, మన చౌరాస్తా:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. భక్తులు తెలంగాణ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కేవలం కొన్నిరోజులే పుష్కరాలు ఉండడంతో భక్తులు భారీగా తరలి వస్తున్నారు. మహిళలు నదీ తీరాన దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్నారు. పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పర్యవేక్షించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటులో వారు ప్రయాణించారు.





## పుష్కర స్నానం ఆచరిం చిన రామగుండం సీపీ

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా బుధవారం సరస్వతి పుష్కర స్నానాన్ని ఆచరించారు. శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనకు ఆలయ పూజారు లు తీర్థ ప్రసాదాలతో పాటు మహదాశీర్వాదాన్ని అంది చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సరస్వతి చిత్రపటాన్ని అందజేశారు.**





## కలెక్టర్ దంపతుల ప్రత్యేక పూజలు

**కాళేశ్వరం, మన చౌరాస్తా :** భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు ఆయన కుటుంబ సభ్యులు సైతం పాల్గొన్నారు. వారికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ఆశీర్వాదాన్ని అందజేశారు.



## ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన

సరస్వతి పుష్కరాలకు వస్తున్న భక్తులకు ప్లాస్టిక్ వినియోగంపై కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి సత్తయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్ధాలపై నదిలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తే నది జలాలు కలుషితమైతున్నాయని భక్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ఆయన సూచించారు.






Local News



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మన చౌరాస్తా : ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా? లేదా? వైద్యులు ఎలా చూస్తున్నారు? వైద్య చికిత్సలు మంచిగా అందుతున్నాయా? ఔషధాలన్నీ ఆస్పత్రిలోనే ఇస్తున్నారా? అని ఆరా తీశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తోన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే సీటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, లాప్రోస్కోపీ సేవలు, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలో పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధరించాలని, పూర్తిగా పనికిరాకుండా ఉంటే కొత్తవి అమర్చాలని ఆదేశించారు. యూడీఐడీ కేటాయింపు కోసం దివ్యాంగులను ఎక్కువ సేపు వరకు వేచి ఉండేలా చేయకుండా, వెంటవెంటనే వారిని పరీక్షించాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ని తనిఖీ



చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఎంసీహెచ్ లో కూడా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ హెచ్ఓడీలు, వైద్యులతో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో సమస్యల గురించి వైద్యులతో చర్చించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య చికిత్సలతో పాటు మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తోన్న వైద్య కళాశాలను సందర్శించి, పర్యవేక్షించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, విద్యార్థుల వసతి గృహం నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం కోసం వేసే పైప్ లైన్స్, ప్రహరీ గోడ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తదితరాల వంటి వాటిపై ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, డీఆర్డీఏ వసంత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 26 నుంచి లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుంచి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా నుంచి మొత్తం 225 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 50 పని దినాల శిక్షణ లో భాగంగా ఈ నెల 26 వ తేదీ నుంచి ఉదయం 8 గంటలకు స్థానిక సీజీఐటీ కాలేజ్ లో వారికి శిక్షణ ప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే అభ్యర్థులు ఈ శిక్షణకి ఒరిజినల్ డాక్యుమెంట్లతో హాజరు కావాలని, లేకుంటే వారు కట్టిన ఫీజు వ్యర్థం అవుతుందన్నారు.

## టెండర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి కావలసిన ఏసీల సరఫరా చేసేందుకు ఆసక్తి కలిగిన వారి నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల బిడ్డర్లు రూ.2 వేలతో డీడీ రూపంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు. దరఖాస్తు లు జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని, ఈ నెల 26 నుంచి 31వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తుల స్వీకారణ కలెక్టరెట్ కార్యాలయంలో ఉంటుందని వెల్లడించారు. జూన్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరెట్లో ఈ దరఖాస్తులను ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**చేర్యాల, మన చౌరాస్తా :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించగా పలువురు నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, నాయకులు పుర్మా ఆగం రెడ్డి, మంజె మల్లేశం, ఆడెపు చంద్రయ్య, ఆడిపు నరేందర్, అల్లం శ్రీనివాస్, మామిడాల నాగరాజు, కాటం శ్రీనివాస్, పోతుగంటి ప్రసాద్, అంబాల రాము గౌడ్, వెంకటయ్య గౌడ్, గూడ రాజిరెడ్డి, చింతల మల్లేశం, గద్దల మహేందర్, తుమ్మలపల్లి సంతోష్, బండి శ్రీనివాస్, గోనె కిషన్, బడే మియా, మల్లిగారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంరిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

కొమురవెల్లి, మన చౌరాస్తా : కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన చిక్కుడు సత్తయ్యకు మంజూరైన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేష్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కును బ్యాంకులో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి ఆయన సూచించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో చెక్కు మంజూరి అయినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీధర్, పాశం స్వామి, చిక్కుడు స్వామి తదితరులు ఉన్నారు.

## జిల్లాలో రెండో దశ ప్రత్యేక టీకాలు



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో రెండవ దశ ప్రత్యేక టీకాల కార్యక్రమం 21 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్టు డీఎంహెచ్ఓ డా.కె.మల్లిఖార్జున్ రావు తెలిపారు. బుధవారం జనగామ జిల్లాలోని కళ్లెం రోడ్ హైరిస్క్ ఏరియా అయిన నిర్మాణ స్థలంలో గుర్తించబడిన పిల్లలకు ప్రత్యేక టీకాలు వేశారు. వలస వచ్చిన నిర్మాణ కార్మికుల పిల్లలను గుర్తించి ఒక బిడ్డకు ఓపీవీ, పెంటా 3 డోసు టీకాలు వేశారు. అలాగే జిల్లాలో ఉన్న పిల్లలకు ఏవైనా డోసులు వేయించుకోకుండా ఉన్నట్లయితే ఈ రెండవ దశ ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని ఉపయోగించుకొని టీకాలు వేయించాలన్నారు.



# రాజీవ్ గాంధీ దేశానికి ఆదర్శం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలన్నారు. రాజీవ్ గాంధీ దేశానికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి లునల్లగోని పుష్ప బాలకిషన్ , ఎండి మసూద్, మాజీ సర్పంచులు గిద్దల రమేష్, పిన్నింటి బాపురెడ్డి, జిల్లా ఓ బి సి వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, బచ్చన్నపేట గ్రామ ఉపాధ్యక్షుడు గంధ మల్ల క్రిష్టయ్య, సీనియర్ నాయకులు దిడ్డిగ రమేష్, అమృత రెడ్డి, గుర్రపు బాలరాజు, నర్సిరెడ్డి, గార్లపాటి మహిపాల్ రెడ్డి, సద్ది నర్సిరెడ్డి, కళ్లెం రమేష్, బాబు, పెద్దటి శ్రీనివాస్, బొమ్మెన రాజయ్య, తమ్ముడి మహేందర్, ఎర్రోళ్ల రాజు, సందేల రాము, కంటెం కరుణాకర్, మచ్చ సుధాకర్, ఆరే మోహన్, ఎండి జహంగీర్, అందే సంజయ్, కొయ్యడ శీను, ఎల్లారెడ్డి, బోడ పట్ల ఐలయ్య, బడే కోల్ శ్రీనివాస్ రెడ్డి, నర్మెట ఆంజనేయులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కర్రే లక్ష్మయ్య, ఎండి షాబుద్దీన్, యాదగిరి పాల్గొన్నారు.

### పార్టీ కార్యాలయంలో...

బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మట్టి బాల రాజు, నీల రమేష్, మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగ్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కురాకుల రవి, సీనియర్ నాయకులు ఎల్లా రెడ్డి, నర్సిరెడ్డి, కొడవటూర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ, పెనిమెల్లి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బోధసు స్వామి, సత్తయ్య, వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు అవధూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్, వెంకట్ రెడ్డి, చిమ్ముల సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, పొన్నం కరుణాకర్, మ్యాకల రమేష్, ఎస్టీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ కూరాకుల సుభాష్, యువ నాయకులు అఖిల్ మాల, నిడిగొండ శివ, లింగాల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# 14వ వార్డులో ఉచిత వైద్య శిబిరం

**జనగామ, మన చౌరాస్తా :** జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం 14వ వార్డు అంబేద్కర్ నగర్ వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో స్కాన్లు, ఎక్స్‌రేలు, కంటి శస్త్రచికిత్సలు, ఎముకల సంబంధిత శస్త్రచికిత్సలు అవసరమైనవారిని రేపు మల్లారెడ్డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్‌కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సు ద్వారా తీసుకెళ్లనున్నారు. ఈ సందర్భంగా దూసరి ధనలక్ష్మి మాట్లాడుతూ సేవే లక్ష్యంగా సాగుతున్న తమ యాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ రోజు శిబిరంలో పాల్గొన్న 10 మంది ప్రత్యేక వైద్యులను జీవిన్ గ్రీన్ హోప్ సొసైటీ తరపున శాలువాతో సత్కరించారు.

# ఘనంగా కంఠమహేశ్వరుడి పండుగ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం ధర్దేపల్లిలో శ్రీకంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులు అందరూ మాల ధారణ వేసి పూజలు నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులతో కంఠమహేశ్వర స్వామికి ఎల్లమ్మ, మైసమ్మలకు జలాభిషేకం చేశారు. ప్రత్యేక పట్నాలతో ముక్కులు చెల్లించారు. కుంకుమార్చన నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు పెద్ద సంఖ్యలు తిలకించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ గిరగాని నరసయ్య, సొసైటీ కార్యదర్శి తాళ్లపల్లి మదర్ గౌడ, సంఘం పెద్దమనుషులు పిచ్చయ్య, యాకయ్య,



సుధాకర్, తాళ్లపల్లి కుమార స్వామి, మాజీ ఎంపిటిసి సుధా, సమ్మయ్య, ఆకయ్య, మెరుగు పెద్దాపురం, సుధాకర్, నాగన్న, ముప్పిడి రాజు, రవి, ఆకయ ఇరగని రాజు మెరుగు చంద్రయ్య, కుమార్ కుమారస్వామి, యాదగిరి, తాళ్లపల్లి సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# దుర్గమ్మ ఆలయంలో పూజలు

**జనగామ, మన చౌరాస్తా :** పుణ్య శ్లోక లోకమాత మహారాణి అహల్యాబాయ్ పల్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో మహారథి ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేత ఆరుట్ల దశమంత రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా నాయకులు పవన్ శర్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అనిల్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తోకల హరీష్, అశోక్, శివ, కృష్ణ, గుజ్జుక రాజు, మహిళా నాయకులు నీరజ, రజినీ, అనుష, వేదిక కవిత పాల్గొన్నారు.

# పుస్తె మట్టెలు అందజేత

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తుడుము సంతోష, ఐలయ్య కుమార్తె సుకన్య వివాహానికి, బచన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల యాధలక్ష్మి, కనకయ్య కూతురు ప్రియాంక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను, రూ.5 వేల నగదు మల్లవరం సుష్మిత వెంకటేశ్వర్లు రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా బచ్చన్నపేట మండలంలోని వారి ఇంటి వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగా ఇచ్చారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్ రెడ్డి, గొట్టే చంద్రమౌళి, కక్కెర్ల ఉపేందర్, సూర్య భాయ్, పిల్లి ఆంజనేయులు, బాలరాజు గౌడ్, సాగర్, గాలి తిరుపతి, సందీప్, నర్సింగరావు, రమ్య తదితరులు పాల్గొన్నారు.

